ప్రజాశక్తి
శుక్రవారం 24 నవంబర్ 2023

బాబా స్వర్ణరథోత్సవ వేడుకల్లో పాల్గొన్న సత్యసాయి ట్రస్టు సభ్యులు, ఎమ్మెల్యే, కలెక్టర్లు

ఇఎస్ఐ ఆసుపత్రికి జాగా దొరకలేదు..!

- ఏడాదిన్నరగా స్థల పరిశీలనకే పరిమితం
- డిస్పెన్సరీలతోనే సరి
- రెఫరల్ ఆసుపత్రులూ లేవు
- అందని ద్రాక్షలా కార్మికులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏడాదిన్నరగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి జాగా దొరకలేదు. ఆసుపత్రి మంజూరై 18 మాసాలు పూర్తయినా స్థలం దొరక్క నిర్మాణాలు ప్రారంభమవలేదు. మరోవైపు రెఫరల్ ఆసుపత్రులు కూడా స్థానికంగా లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు అనారోగ్యం బారినపడితే లక్షలు ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొంది. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఖరారు చేయడంలోగానీ, రెఫరల్ ఆసుపత్రులను కేటాయించే అంశంపైగాని పాలకులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు.

ఏడాదిన్నర క్రితం ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు

2022 మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో ఆసుపత్రులను మంజూరు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ధారించారు. కాని ఇప్పటికీ స్థల నిర్ధారణ పూర్తవలేదు. రెండు పర్యాయాలు కేంద్ర ఈఎస్ఐ అధికార బృందం పర్యటించి కూడా వెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి చొరవ లేకపోవడంతో ఈ ఆసుపత్రి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే అందరూ ఉన్నప్పటికీ దీనిపై దృష్టి సారించిన దాఖలాల్లేవు. హిందూపురం పార్లమెంట్ సభ్యులుగానున్న గోరంట్ల మాధవ్ సైతం దీని ఏర్పాటుకు కృషి చేయాలేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

డిస్పెన్సరీల్లో ప్రాథమిక చికిత్సతోనే సరి..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇఎస్ఐ పరిధిలో 40వేల మందికిపైగా కార్మికులున్నారు. యజమాన్యాల తరుపున ఈఎస్ఐకు కొంత మొత్తాన్ని రెగ్యులర్‌గా చెల్లిస్తున్నారు. వీరికి కార్మికశాఖ ద్వారా ఈఎస్ఐ నుంచి అవసరమైన వైద్య సేవలందాల్సి ఉంది. ఇందుకుగానూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురంలో రెండు డిస్పెన్సరీలున్నాయి. అక్కడ ప్రాథమిక వైద్యం వరకు అందించడానికి వీలుంది. ఏదైనా క్లిష్టతరమైన ఆరోగ్య సమస్యలొస్తే మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలందించాల్సి ఉంటుంది. దీనికి గతంలో రెండు ప్రయివేటు ఆసుపత్రులకు రెఫర్ చేసేవారు. ఇప్పుడు ఆ రెఫరల్ ఆసుపత్రులను కూడా తొలగించారు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే తిరుపతికెళ్లాల్సి ఉంటుంది. అక్కడా పరీక్షించి మెరుగైన వైద్యమందివ్వాలంటే అక్కడి నుంచి వారు రెఫర్ చేయాల్సి ఉంటుంది. దీంతో కార్మికులకు ఈఎస్ఐ ద్వారా వైద్యమందటం ఇబ్బందికరంగా మారింది. కనీసం రెఫరల్ ఆసుపత్రులను అయినా స్థానికంగా ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

ఈఎస్ఐ వైద్యసేవలందే విధంగా చర్యలు తీసుకోవాలి

ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటుకు సాధ్యమైనంత త్వరగా స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాలి. అంత వరకు స్థానికంగా అవసరమైన వైద్యసేవలందించేందుకు వీలుగా రెఫరల్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి. కార్మికులకు ఏదైనా సమస్యలొస్తే వైద్యానికి అధికంగా ఖర్చులై అప్పులపాలయ్యే పరిస్థితులున్నాయి. కావున ప్రభుత్వం చొరవచూపి ఇఎస్ఐల ద్వారా మెరుగైన వైద్యసేవలందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

నాగేంద్ర కుమార్,
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

ప్రశాంతి నిలయంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు ప్రశాంతి నిలయం స్వర్ణ రథోత్సవ వేడుకలను నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు ప్రశాంతి నిలయంలో స్వర్ణ రథోత్సవ వేడుకలు జరిగాయి. స్వర్ణ రథంపై సత్యసాయిబాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ మందిరం చుట్టూ పురవీధుల్లో ఊరేగించారు. గతంలో సత్యసాయిబాబా రథంలో ఊరేగేవారు. ప్రస్తుతం బాబా చిత్రపట్టాన్ని రథంలో ఉంచి ఊరేగించే ఆనవాయితీని ట్రస్టు సభ్యులు కొనసాగిస్తున్నారు. స్వర్ణ రథాన్ని చూడటానికి ప్రజలు, భక్తులు, పర్యాటకులు పుట్టపర్తి వీధుల్లో బారులుదీరారు. అనంతరం సాయి కుల్వంత్ హాలులో సాయి విద్యార్థులు సంగీత కచేరి నిర్వహించారు. సత్యసాయి చిత్రపటాన్ని ఉయ్యాలలో ఉంచి జోలపాట పాడారు. స్వర్ణ రథోత్సవ వేడుకల్లో సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్‌తో పాటు యూనివర్సిటీ ఛాన్సలర్ చక్రవర్తి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ గౌతమి, అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో పాటు సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కళ్యాణమస్తు, షాదీతోఫా మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్ తదితరులు

కళ్యాణమస్తు, షాదీతోఫా సాయం అందజేత

జిల్లాలో 329 మందికి రూ.2.35 కోట్లు సాయం : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా ద్వారా జిల్లాలో మొత్తం 329మందికి రూ.2.35 కోట్ల సాయాన్ని అందజేసినట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. గురువారం ఉదయం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా జిల్లా స్థాయి పంపిణీ కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై- సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లోకి కళ్యాణమస్తు, షాదీతోఫా సొమ్మును జమ చేశారన్నారు. ఈ పథకానికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను అనుసరించి రాబోయే రోజుల్లో అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

పేదలందరికీ ఇళ్ల పట్టాలివ్వాలి

- హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ

పేదలతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎం.ఇంతియాజ్

హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ కోరారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వివిధ శాఖల అధికారులకు గురువారం నాడు పేదలు వినతిపత్రాలు అందజేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ రమణకు, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ దర్బార్‌వలికి, నగర పంచాయతీ కార్యాలయంలో మేనేజర్‌తో పాటు పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో వివిధ కాలనీల్లో ఇళ్లు లేని నిరుపేదలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యక్తిగతంగా, ఉమ్మడిగా అధికారులు అందరికీ దరఖాస్తు చేసుకున్నారన్నారు. నెలలు గడుస్తున్నా అధికారులు పేదలకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. అధికారులపై నమ్మకం లేక ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. ఆ గుడిసెలను కూడా రాత్రిళ్లు అధికారులు జెసిబిలతో తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి సమయంలో పేదల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించామని చెప్పారు. దీనిపై స్పందించిన హైకోర్టు పెనుకొండ ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 688లో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించిందన్నారు. ఈ మేరకు అధికారులు హైకోర్టు ఉత్తర్వులను తక్షనం అమలు చేసి పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.గంగాధర్, సిపిఎం కమిటీ సభ్యులు తిప్పన్న, ఇళ్ల స్థలాల సాధన కమిటీ నాయకులు జయంతి, దిల్షాద్, అభి, నాగమణి, దివ్యభారతి, లలితమ్మ, అంజినప్ప, లింగమ్మ, షబానా, జబీనా పాల్గొన్నారు.

ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : టిడిపి

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రవ్యాప్తంగా బిసిలను వేరుస్తున్న జగన్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని కుంచిటి వక్కలిగ సాధికార సమితి టిడిపి రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప, హిందూపురం అధ్యక్షులు బిఎల్ఆర్.వీరకేతరాయప్ప పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం బిసిల పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రోజురోజుకు బిసిలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మూకుమ్మడిగా బిసిలందరూ ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. కార్యక్రమంలో అశ్వత్థామప్ప, ఆదినారాయణ, రాజగోపాల్, ఈశ్వరప్ప, రామాంజనేయులు, సన్నమారేగౌడ్, రామన్న, బి.నారాయణప్ప, మంజునాథ్, కెంపన్న, క్రిష్టప్ప, శ్రీరామేగౌడ్, గౌడ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కెపిఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి-సోమందేపల్లి

సోమందేపల్లిలో వైసిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌కెపిఎల్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ముఖ్యఅతిథి, పెనుకొండ నియోజకవర్గ వైసిపి పరిశీలకులు బాబుల్‌రెడ్డి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వకుండా సెల్‌ఫోన్ గేమ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారని, తద్వారా మానసికంగా దెబ్బతింటున్నారన్నారు. ఇలాంటి తరుణంలో క్రీడాకారులను ప్రోత్సహించి మానసిక, శారీరక ఉల్లాసానికి ప్రాధాన్యత కల్పించే క్రికెట్ టోర్నీ నిర్వహించడం హర్షణీయమన్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి, బాబాలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పెనుకొండ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, రొద్దం అక్కులప్ప, పరిగి బాలాజీ, ఈదులబళ్లాపురం నాగభూషణరెడ్డి, రొద్దం నారాయణరెడ్డి, లక్ష్మినరసప్ప, సర్పంచి అంజినాయక్, బుజ్జిరెడ్డి, దొరసామిరెడ్డి, చాలకూరు జగదీష్‌రెడ్డి, వైసిపి నాయకులు, క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-లేపాక్షి

ఉపాధి పనుల వద్ద కూలీలతో మాట్లాడుతున్న రాష్ట్ర పిఆర్ కమిషనర్ రాజశేఖర్

మండల పరిధి లోని సోమిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో జరుతున్న ఉపాధి హామీ పనులను గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ రాజశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గొంగిటిపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. సకాలంలో కూలి డబ్బులు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. రోజుకు ఎంత కూలి పడాలని ప్రశ్నించగా రూ. 275 రావాలి కానీ రూ. 256ం వస్తుందని తెలిపారు. మండలంలో 8,339మంది కూలీలు ఉండగా కేవలం 508 మంది మాత్రమే పని చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులకు అనుకూలంగా ఉపాధి పనులు చేయాలన్నారు. ఆయన వెంట ఇఒఆర్‌డి శివన్న, ఎపిఒ జ్యోతి, సెక్రటరీ ప్రకాష్, ఎపిఎం జయచంద్ర, సీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

తేరువీధిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి-మడకశిర

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మె ల్యే డాక్టర్ తిప్పేస్వామి పట్టణంలోని తేరువీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్‌ను మంజూరు చేయించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను గురువారం నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ తనయుడు, తాలూకా సోషల్ మీడియా కన్వీనర్ జయరాజు పర్యవేక్షిం చారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఆయనతో పాటు 12వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు ఫకృద్దీన్, కాంట్రాక్టర్లు శివరామగౌడ్, రానాప్రతాప్, సచివాలయ కన్వీనర్ గోపి, అంజలి, నగేష్, నవీన్, వైసిపి నాయకులు సనావుల్లా, తిమ్మరాజు, ధర్మవరం శేఖర్, చందన్, మహమ్మద్, బిరివల సాధిక్ మౌలా ఉన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి -పెనుకొండ

'లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం'లో భాగంగా బోధన అభ్యసన ప్రక్రియను మెరుగుపరచుకొనేందుకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 3 మండలాలకు సంబంధించిన గణితం, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు, జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు 2 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని జిల్లా ఉప విద్యా శాఖ అధికారి రంగస్వామి గురువారం తెలిపారు. కార్యక్రమంలో సబ్జెక్ట్ శిక్షకులు ఎంఇఒ చంద్రశేఖర్, సుధాకర్ హెచ్‌ఎం రామకృష్ణప్ప పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అమరాపురం

మండల పరిధిలోని కేశవరం, హేమావతి, కెంకెర గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గునేహళ్లి గురుమూర్తి ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ పార్టీ ముందడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరమ్మ కాలనీ, రైతులకు ఉచితంగా బోర్లు, శ్రీరామిరెడ్డి నీరు, తదితర గొప్ప పనులు చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమంలో హనుమంతరాయప్ప, శివరాం, ఈశ్వరప్ప, గునేపల్లి గురుమూర్తి, బంగారు హనుమంతరాయప్ప, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మడకశిర రూరల్

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని ఆదిరెడ్డిపాలెం వద్ద ఉన్న అక్షర జూనియర్ కళాశాలలో ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్, టిబి వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ఒఆర్‌డబ్ల్యు పద్మావతి మాట్లాడుతూ హెచ్‌ఐవి సంక్రమణ, జాగ్రత్తలు, నివారణ మార్గాలు, మందుల గురించి వివరించారు. హెచ్‌ఐవి బాధిత గర్భిణి నుంచి బిడ్డకు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, లక్షణాలు ఉన్న వారిని ప్రేమతో పలకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార్, కరస్పాండెంట్ దినేష్, ఫోర్డ్ ఎన్‌జిఒ మూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చనిచెట్లతో పల్లెల్ని నింపుదాం

ఎంపీ రామ్మోహన్ నాయుడు

నిడిగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఫ్యాక్షన్, గ్రామ కక్షలను రూపుమాపి పల్లెల్ని పచ్చటి చెట్లతో నింపుదామని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామంలో ధర్మవరం టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిటాల రవీంద్ర ట్రస్ట్ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ మొక్కలను నరకడం చాలా సులవుని, అయితే వాటిని పెంచడం చాలా కష్టం అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని పరిటాల మెమొరియల్ ట్రస్ట్ ద్వారా గ్రామాల్లో చేపట్టడం అభినందనీయం అన్నారు. గ్రామాల్లో ఫ్యాక్షన్, కక్షలను నిర్మూలించేందుకు యువ నాయుడు పరిటాల శ్రీరామ్ చెట్లను పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజాభివృద్ధి కోరుతూ రాజకీయాల్లో వచ్చిన పరిటాల శ్రీరామ్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ పల్లె ప్రశాంత వాతావరణంలో ఉండాలన్న ఉద్దేశంతో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చెట్లు నరికే సంస్కృతి పోయి చెట్లను పెంచే సంస్కృతి రావాలని ఆకాంక్షించారు. పరిటాల మెమొరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల నుంచి ఫ్యాక్షన్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో తాము ఈకార్యక్రమం చేపట్టామన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ మెక్కలు నాటడం మంచి కార్యక్రమం అన్నారు. పరిటాల రవీంద్రతో రాజకీయంగా తాను కలిసి పని చేశానని, ఆయన మంచి నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంటప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, సర్పంచి నాగభూషణం, గంగలకుంట రమణ, మదనపు పోతులయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో ఘనస్వాగతం

నిడిగల్లు గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడుకు బత్తలపల్లిలో టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి వెళ్తున్న సమయంలో బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామం వద్ద టిడిపి రైతుసంఘం నాయకులు చల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీ రామ్మోహన్ నాయుడును గజమాలతో సత్కరించారు. ఎర్రాయిపల్లి గ్రామం నుంచి బత్తలపల్లి వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి సతీష్, ముల్లగూరు జగ్గు, అప్పస్వామి, జొన్నలగడ్డ రంగనాయుడు, సంగాల సూరి, తరిగోపుల చౌదరి, బొమ్మినేని శ్రీరాములు, వెంకటగారిపల్లి బాబు, సుధాకర్, వెంకట చౌదరి పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్ రాజ్యాంగం అమలు

ఎస్సీ వర్గీకరణతో ఒరిగేది ఏమీ లేదు : మాజీ ఎంపి హర్షకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి హర్ష కుమార్

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు జగన్ రాజ్యాంగం అమలవుతోందని అమలాపురం మాజీ ఎంపి హర్షకుమార్ విమర్శిం చారు. ఎస్సీ వర్గీకరణ ఎవరికీ అవసరం లేదని, వర్గీకరణతో వైశ్యామ్యాలు ఏర్పడతాయి తప్ప ఒరిగేదేమీ లేదని, మనమందరం అన్నదమ్ముల్లా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణం లోని సాయిబాబా దేవాలయం ఆవరణలో గురువారం వనికే ఓబవ్వ జయంత్యుత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హర్షకుమార్, మైసూరు సంస్థాన మఠాధిపతి ప్రకాష్ స్వామీజీ, కర్నాటక మాజీ ఎమ్మెల్యే నెహ్రూ వాలేకర్, అనంతపురం చిన్నపిల్లల వైద్య నిపుణులు దినకర్, హిందూపురం ఆర్‌డిఒ మోహన్‌దాస్, పశు వైద్యాధికారి రాజన్న హాజరయ్యారు. ముందుగా సాయిబాబా దేవాలయం నుంచి స్వామీజీ, హర్షకమార్‌లను పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం సాయిబాబా దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో హర్ష కుమార్ మాట్లాడుతూ గతంలో పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందేదని, ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో స్కాలర్‌షిప్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాజ్యాధికారంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాలలు వెనుకబడి ఉన్నారన్నారు. 30 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం వర్గీకరణ గురించి అడగడం లేదని కొన్ని రాష్ట్రాలు మాత్రమే వర్గీకరణ కావాలని పట్టుబడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనరసప్ప, సోమ్‌కుమార్, కృష్ణమూర్తి, ఇనగలూరు వెంకటస్వామి, కాచికుంట వెంకటేష్, చిట్నడకు శ్రీధర్, పలుకూరు పాండురంగమూర్తి, జయరామప్ప, మడకశిర సోమన్న, మందలపల్లి బసవరాజు, నాగరాజు, గంగాధర్, నరసింహమూర్తి, ఎమ్మార్ మూర్తి, గురుస్వామి, హనుమంతరాయప్ప, నారాయణప్ప, వెంకటేష్, మంజునాథ్, నియోజకవర్గంలోని ఐదు మండలాలు, కర్నాటక నుంచి మాల కులస్తులు భారీగా తరలివచ్చారు.

వైసిపి నేతలకు చేదు అనుభవం

ప్రజాశక్తి-కనగానపల్లి

'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో నాయకులను నిలదీస్తున్న కుర్లపల్లితండా గ్రామస్తులు

మండల పరిధిలోని కుర్లపల్లితండాలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. వైసిపి మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిపి కుంపటి భాగ్యమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్మహించగా గ్రామస్తుల నుంచి నిరసనలు, నిలదీతలు ఎదురయ్యాయి. ఈ నాలుగన్నరేళ్లలో మా గ్రామానికి ఏమి చేశారని వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో గ్రామంలో జరిగిన అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించగా వారు సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. శ్మశానవాటికకు స్థలం కొని ఇస్తానని మాట ఇచ్చిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంతవరకూ సెంటు భూమి కొనివ్వలేదని ధ్వజమెత్తారు. ఇంటి స్థలాలు ఇచ్చి 45 గృహాలు నేనే కట్టిచ్చి ఇస్తానన్నా ఎమ్మెల్యే ఒక్క ఇళ్లయినా కట్టిచ్చి ఇచ్చాడా అని నిలదీశారు. వైసిపి ప్రభుత్వంలో రెడ్లదే పెత్తనం అంటూ గిరిజనులు అసహనం వ్యక్తం చేశారు.

మడకశిర : పట్టణంలోని కోటవీధి సచివాలయం పరిధిలోని మారెమ్మ గుడి వద్ద గురువా రం 'వై ఎపి నీడ్స్ జగన్'(సంక్షేమ పథకాల బోర్డ్ ప్రదర్శన) కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే మారెమ్మ గుడిలో వైసిపి జెండాను ఆవిష్కరించి, అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు గత ప్రభుత్వానికి, జగన్ ప్రభుత్వానికి మధ్య తేడాను వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట కామప్ప, మున్సిపల్ ఛైర్మన్ తనయుడు జయరాజ్, ఈశ్వర్(విక్రమ్), కౌన్సిలర్లు మేఘన, రమేష్, శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు పకృద్దీన్, సచివాలయ కన్వీనర్లు గోపి, అంజలి, శ్రీనివాసులు, నగేష్, ఈశ్వర్, మారుతి, సచివాలయ, మెప్మా సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

ధర్మవరం టౌన్ : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం ఎదురుగా, ఎన్టీఆర్ సర్కిల్, వైఎస్సార్ విగ్రహం వద్ద గురువారం శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వాహకులు బీరే శ్రీరాములు నేతృత్వంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రక్తదాతలను అభినందించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో 62 మంది రక్త దానం చేయడం అభినందనీయమన్నారు. శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వాహకులు బీరే శ్రీరాములు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గజల్ శివతో పాటు కౌన్సిలర్లు కేతా లోకేష్, శంకర తేజ, మెగా రక్తదాన శిబిర సహాయ నిర్వాహకులు పడిగేరి నాగరాజు, మేకల శివ, బంధనాథం కృష్ణమూర్తి, దాసరి శివ, ఉమ్మడి ప్రసాద్, హిందూపురం రక్త నిధి బస్సు సిబ్బంది చిట్టిబాబు, అనిల్, అంజి, సోము తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

చిలమత్తూరు : మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ గురువారం తనిఖీ చేశారు. కార్యాలయం లోని పలు రికార్డులకు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ సభ్యత్వ నమోదు పెంచుటకు తగుచర్యలు తీసుకోవాలని లైబ్రరీ బకాయిలు వసులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన

చిలమత్తూరు : మండల పరిధిలోని దోరణాలపల్లి,మొరసలపల్లి గ్రామాల్లోని పంటపొలాలను ఏరువాక కేంద్రానికి చెందిన శాస్త్ర వేత్త శ్రీరామసుబ్బయ్య తదితరులు పరిశీలించారు. బోరు బావుల క్రింద సాగుచేసిన వేరుశనగ, కందిపంటను పరిశీలించారు. పంటను ఆశించే చీడపురుగు, శనగ పుచ్చ పురుగును గుర్తించి వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వంశీక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గ్రామపంచాయతీ వై కొత్తపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు 22 రోజుల క్రితం విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. ఈ మేరకు మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో వైసిపి కదిరి మండల అధ్యక్షులు తోట అమర్నాథ్ రెడ్డి సమక్షంలో మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ నాయక్, సర్పంచి తోట లక్ష్మి , గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో బస్సులు నడపాలి

కదిరి అర్బన్ : విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు ముని కుమార్,ఉపేంద్ర మాట్లాడుతూ రోజు మార్చి రోజు బస్సులు నడుపుతామని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులు పాఠశాలకు రోజు వెళ్లాలా? లేక రోజు మార్చి రోజు వెళ్లాలా? అని ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన విరమించమని వారు భీష్మించారు. స్పందించిన ఆర్టీసీ డిఎం మైనుద్దీన్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు బస్సులు నడుపుతామని హామీ ఇచ్చారు.

విద్యాభివృద్ధికి కృషి

బత్తలపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోనిబాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఇఒలు మాట్లాడారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో వినికిడి లోపం గల విభిన్న ప్రతిభావంతురాలైన విద్యార్థిని పి.హాని (10 వ తరగతి)కి సమగ్ర శిక్ష ద్వారా వచ్చిన రూ.37వేలు విలువైన ట్యాబ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌డిలు ఖాదిరెడ్డి, జిఆర్‌వి. ప్రసాద్, సీఆర్పీ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PENUKONDA
O.S 14/2021

Between:
Kakarla Raghavendra Naidu. ...Plaintiff
And
Kakarla Lakshmi Rangaiah & others. ...Defendents

D2 : Kakarla Bakthavastala Naidu
S/o Late Ranganna. D.NO 1-428,
R.Kottala, Roddam Mandal.

ఇందు మూలముగా యావన్మందికి తెలయజేయడం ఏయనగా పై దావాలోని వాది విభాగాల కొరకు దావా వేసియున్నారు. ఎన్నిసార్లు నోటుసులు పంపిన అవి చేరడంలేదు. కావున మీరు ఈ ప్రకటన చూసిన వెంటనే 28.11.2023 వ తేది పగలు 10.30 గంటలకు ఖుద్దున గాని వకీలు ద్వారా కాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపవలసింధిగా ఇందుమూలముగా తెలియజేయడం అయినది. ఒక వేళ మీరు హాజరుకాని పక్షంలో పైదావాలో మీకు పరోక్షముగా తీర్మాణం చేయబడును అని తెలియజేయడం అయినది

ఇట్లు
వాల్మీకి శ్రీనివాసులు, BA. BL.,
Advocate
Penukonda
(By order of the court)

ఎమ్మెల్సీ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

వైసిపి నాయకులు బాబురెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు బాబురెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

ఎమ్మెల్సీ ఇక్బాల్ చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని వైసిపి నాయకులు చల్లాపల్లి బాబురెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ బుధవారం హిందూపురానికి వచ్చి తనపై చేసిన ఆరోపణలను బాబురెడ్డి ఖండించారు. గురువారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబురెడ్డి మాట్లాడారు. వైసిపి ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ అభివృద్ధి కోసమే పని చేశానని అన్నారు. ప్రస్తుతం సైతం పార్టీ పెద్దలు చెప్పడంతోనే హిందూపురానికి వచ్చి నాయకులను సమన్వయం చేస్తు, పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్నానని చెప్పారు. అయితే ఎమ్మెల్సీ ఇక్బాల్ ' బాబు రెడ్డి ఎవరు.. పార్టీకి అతనికి సంబంధం ఏమి' అని మాట్లాడారన్నారు. ఎమ్మెల్సీ ఇంకా పోలీసు అధికారిగా ఉన్న సమయంలోనే పెనుగొండ నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తగా పనిచేశానని గుర్తుచేశారు. తనను కలవడానికి వచ్చిన వారిని భయభ్రాంతులకు గురి చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యక్తిగతంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపించాలన్నారు. ఈ విషయంపై తాను బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో అందరిని సమన్వయం చేసుకొని, గెలుపే లక్ష్యంగా పనిచేసి, టిడిపికి కంచుకోటను బద్దలు కొడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వేణు రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, జెకెసి జిల్లా కోఆర్డినేటర్, కౌన్సిలర్ మారుతీ రెడ్డి, కౌన్సిలర్ షాజియా, నాగేంద్రబాబు, పట్టణ ఏ, బి బ్లాక్ కన్వీనర్లు సిపిసి సాదిక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులను రెండు రోజుల్లోపు పూర్తి చేయాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఓటరు జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఓటర్ జాబితాకు సంబంధించి పెండెన్సీ ఫామ్స్‌పై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధర్మవరం అర్బన్, కదిరి అర్బన్, మడకశిర మండలంలో ఓటర్ జాబితాకు సంబంధించిన పెండెన్సీ ఫామ్ ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటినిరెండు రోజులలోపల క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బిఎల్ఓలు ఒకటికి రెండుసార్లు ఓటరుజాబితా పరిశీలించి తప్పులు లేని ఓటరుజాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లాలో డుప్లికెట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహమై వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 ల పెండిన్సీలు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జిల్లాలో రోల్ అబ్జర్వర్ పర్యటన ఉంటుందని చెపాపరు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే ఫిర్యాదు దరఖాస్తులపైన సిఇఒ కార్యాలయం నుండి ఇదివరకే జారీ చేసిన సూచనలను అనుసరించి విచారించాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు కోసం, తొలగింపుల కోసం పెద్ద ఎత్తున వచ్చే దరఖాస్తులను రోజువారి పర్యవేక్షించాలన్నారు. ఆగళి, ముదిగుబ్బ, కదిరి అర్బన్, కదిరి రూరల్, ధర్మవరం మున్సిపాలిటీ, మడకశిర, మండలాలలో తహశీల్దార్లు తప్పులేని ఓటర్లు జాబితా సవరణకు కృషి చేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెంట్, ఎన్నికల డిప్యూటీ తాహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే లక్ష్యం సాధ్యం

డిప్యూటీ కలెక్టర్ స్వాతి

డిప్యూటీ కలెక్టర్ స్వాతిని సన్మానిస్తున్న అధ్యాపకులు

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులు ఇష్టంతో చదివితే లక్ష్యం సాధించడం తథ్యం అని గుంటూరు జిల్లా డిప్యూటి కలెక్టర్ స్వాతి అన్నారు. పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని అయిన స్వాతి గత సంవత్సరం నిర్వహించిన యూపిఎస్‌సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, డిప్యూటి కలెక్టర్‌గా ఎంపిక అయింది. ఆమెను గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ స్వాతి మాట్లాడుతు విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలన్నారు. తాను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుకుని ఈ స్థాయికి ఎదిగానన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి మాట్లాడుతు స్వాతిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, తిరుమలమ్మ, శ్రీలక్ష్మి, వెంకటేష్, పోలప్ప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పరిగి : తాను విద్యార్థి దశలో పదవ తరగతి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత అయిన సందర్భంలో పరిగిలో తహశీల్దార్ గెజిటెడ్ సంతకం కోసం తాను, తన అమ్మ మూడు రోజులు ఇదే కార్యాలయం చుట్టూ తిరిగామని ఇప్పుడు అదే తహశీల్దార్ కార్యాలయంలో సన్మానించబడటం సంతోషంగా ఉందని ఇటీవలే డిప్యూటీ కలెక్టర్‌గా నియామకమైన పరిగి మండలం గోరవనహళ్లికి చెందిన స్వాతి తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఎస్ఐగా పనిచేస్తున్న స్వాతి మరింత ఉన్నతమైన స్థానాన్ని సంపాదించాలని పట్టుదలతో గ్రూప్ వన్ పరీక్షలు రాసింది. అందులోఉత్తమ ప్రతిభ కనబరిచి డిప్యూటీ కలెక్టర్‌గా నియామకమైన స్వాతి తన సొంత పనుల్లో భాగంగా పరిగి తహశీల్దార్ కార్యాలయానికి గురువారం వచ్చారు. ఈసందర్భంగా స్వాతిని స్థానిక తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ సొంత ప్రాంతంలో తనపై ఇంత అభిమానాన్ని చూపించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. తాను ఏ ప్రాంతంలో పనిచేసినా ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తాను పడిన కష్టం పడిన శ్రమ వృథా కాలేదని విద్యార్థి దశ నుండే ఉన్నతమైన లక్ష్యంతో విద్యను అభ్యసిస్తే లక్ష్య సాధన సులభతరం అవుతుందని అన్నారు.

టిడిపి హయాంలోనే కదిరి అభివృద్ధి : కందికుంట

ప్రజాశక్తి కదిరి అర్బన్

విలేకరులతో మాట్లాడుతున్న కందికుంట

టిడిపి హయాంలోనే కదిరి ప్రాంతం అభివృద్ధి చెందిందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో చేసిన అభివృద్ధిని సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా చూపిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ గృహకల్పన డిట్కో నివాసాల వద్ద సెల్ఫీ తీసి స్థానిక ఎమ్మెల్యేకి టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని చూపిస్తూ సవాల్ విసిరారు. టిడిపిలో చేసిన అభివృద్ధిని చూపించమని కోరారని అందుకు తాము ఈ సెల్ఫీ చాలెంజ్ చేస్తున్నామని చెప్పారు. వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు లేనిపోని అబద్ధాలతో అపోహలతో ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి కౌన్సిలర్ ముస్తఫా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయట్రస్టు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాయలసీమ వ్యాప్తంగా ఆత్మీయట్రస్టు చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని అనంతపురం ఏఎస్పీ హనుమంతు పేర్కొన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా జయంతి వేడుకలకు బందో బస్తు నిమిత్తం వచ్చిన ఆయన తిరుగు ప్రయాణంలో ధర్మవరంలోని ఆత్మీయట్రస్టు చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ శెట్టిపి సూర్యప్రకాశ్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఏఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న నిరుపేద రైతు కుటుంబాలకు, పేద విద్యార్థిని విద్యార్థుల ఉన్నతచదువులకు ఆర్థిక సాయం అందించడంతోపాటు బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధికి కకృషిచేయడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా ఉచిత వైద్యశిబిరాలు, ఉచిత రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ పుస్తకాలు విద్యాసామాగ్రి పంపిణి తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గవిషయమన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్వో

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో పెండింగ్ ఉన్న ఫామ్ 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు డిఆర్ఒ కొండయ్య తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని తన చాంబర్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం తరపున వెంకటేష్, సిపిఐ వేమన్న, బీఎస్పీ సుబ్బరాయుడు, జనసేన తిరుపతేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధన మేరకు ఫామ్ 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆడిషన్స్, డిలేషన్స్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఇదివరకే రాజకీయ పార్టీలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించామని తెలిపారు. వీఆర్వోలు, ఏఈ ఆర్వోలు కూడా అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఫిర్యాదు వచ్చిన వాటిని బాధ్యతాయుతంగా స్వీకరించి పరిష్కరించాలని డిఆర్ఒ ఆదేశించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ ఈ దరఖాస్తుల ప్రక్రియలో ఎట్టి పరిస్థితులను వాలంటీర్ల భాగస్వామ్యం ఉండకూడదని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 3వ వార్డు ఆర్‌టిసి కాలనీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మం వార్డు కౌన్సిలర్ లక్ష్మి మహేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దీపిక వార్డులో ఇంటింటికీ వెళ్లినాలుగున్నరేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఎ, బి బ్లాక్‌ల కన్వీనర్లు సిపి సాధిక్, నరేష్, జెకెసి కన్వీనర్ శివశంకర్ రెడ్డి, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు షాజియా, రోషన్ అలీ, లక్ష్మీ మహేష్ గౌడ్, కిరోసిన్ బాబు, కాణిపాకం టెంపుల్ డైరెక్టర్ రవీంద్రుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మహేంద్రనాథ్ రెడ్డి, వార్డు ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండలంలోని రామస్వామి తండాలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి , జెడ్పిటిసి తిరుమల సేవ్ నాయక్, సర్పంచులు మినీబాయ్, నాగ భూషణ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అన్ని వర్గాల ప్రజలకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలిచారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సర్పంచి చల్లా కరుణాకర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం దంపెట్ల గ్రామ సచివాలయంలో ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. బీసీ కాలనీ వద్దకు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ దివాకర్, కార్యదర్శి భారతి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, స్టోర్ డీలర్ ఆదిశేషయ్య, నాయకులు చెన్నారెడ్డి, కుమ్మర పోతలయ్య, రమణారెడ్డి, గోపాల్ రెడ్డి, కుమ్మర సుధాకర్, వెంకటనారాయణ, వెంకటపతి, ఆదినారాయణ, ప్రసాదరెడ్డి, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దీపిక

నేరాలు ఘోరాలు

తల్లిదండ్రులపై తనయుడి హత్యాయత్నం

బత్తలపల్లి : మద్యానికి బానిసైన వ్యక్తి కని పెంచిన తల్లిదండ్రులపై హత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని గంటాపురం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు... మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన జాంపుల పెద్ద అప్పస్వామికి ఇద్దరు కుమారులు. ఈ మేరకు ఆయన తనకున్న ఆస్తిని ఇరువురికి సమానంగా పంచి ఇచ్చాడు. ఈ మేరకు తల్లిదండ్రులు జీవనాధారం కోసం ఉంచుకున్న 2 సెంట్ల స్థలాన్ని విక్రయించగా రూ. 1.50 లక్షలు వచ్చాయి. ఇది తెలుసుకున్న చిన్న కుమారుడు జాంపుల సురేష్ బాబు, అలియాస్ బాబుల్ తనకు డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను సతాయించాడు. నిత్యం మద్యం తాగి డబ్బులుకోసం తల్లిదండ్రులతో గొడవపడేవాడు. జీవనాధారం కోసం తమ వద్ద ఉంచుకున్న డబ్బులు ఇవ్వలేమని తెగేసి చెప్పడంతో జాంపుల సురేష్ మద్యంమత్తులో బుధవారం అర్ధరాత్రి ఇంటిలో నిద్రిస్తున్న తండ్రి పెద్ద అప్పస్వామిని కొడవలితో తలపై నరికాడు. ప్రక్కనే నిద్రిస్తున్న తల్లి లక్ష్మీదేవి అడ్డు రాగా మెహంపై కొడవలితో నరికాడు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిలో తల్లి పరిస్థితి విషమంగా ఉంది. తండ్రి పిర్యాదు మేరకు అతని కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ముదిగుబ్బ : మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లికి చెందిన వెంకటరమణప్ప (55) ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటరమణప్ప రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడని, ఇతనికి రెండు చెవులు సరిగా వినిపించవు. బుధవారం రాత్రి సమయంలో బహిర్భుమికి రైల్వే లైను మీదుగా వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుత్తి : పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన మగ్బూల్ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మగ్బూల్ కుటుంబ సమస్యలతో గుత్తికోట రైల్వేస్టేషన్ సమీపంలో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మహిళపై దాడి

గార్లదిన్నె : మండల పరిధిలోని కోటంక గ్రామంలో ఓ దళిత మహిపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కోటంకలో పేదలు సాగు చేసుకున్న సర్వే నెంబర్ 243 ప్రభుత్వ భూమిలో పోలీసులు, గ్రామస్తులు గురువారం చింతచెట్లు నాటారు. దీంతో దళితురాలు సుగుణతోపాటు మరికొంతమంది రైతులు అడ్డుకున్నారు. దీంతో గ్రామానికి చెందిన కొందరు పేద రైతులపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో సుగుణకు తీవ్రగాయాలయ్యాయి.

మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రదర్శిస్తున్న పల్లె, తదితరులు

ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యం : పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, బాబుతోనే భవిష్యత్తుకు భరోసా అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగుతూ చంద్రబాబు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడూరు ఓబులేసు, శ్రీరామిరెడ్డి,. దేవేందరరెడ్డి. పచ్చ మోహన్ నాయుడు, బుగ్గపల్లి నాగరాజు, వాసుదేవ రెడ్డి, రామాంజి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

బుక్కపట్నం : భగవాన్ సత్య సాయి బాబా జయంతిని మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో సత్య సాయి బాబా చిత్రపటాన్ని పురవీధులలో ఊరేగించారు. సాయిబాబా భక్తుడు కాయగూరల చంద్ర ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సత్య సాయి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : కొత్త చెరువులో సత్య సాయి బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. సత్య సాయి సేవా సమితివారు ఎలమందల రవి, సిమెంట్ బ్రిక్స్ రఘు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పుట్టపర్తి క్రైమ్ : సత్యసాయి 98వ జన్మదిన వేడుకలు సందర్భంగా పుట్టపర్తి పట్టణంలో భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గణేష్ సర్కిల్, గోకులం, చిత్రావతి రోడ్డు, సమాధి రోడ్డు, సాయి టవర్ రోడ్డు, వాసవి సత్రం వద్ద, సత్యమ్మ సర్కిల్ లో, బ్రిడ్జ్ సర్కిల్లో, చిత్రావతి బైపాస్ రోడ్డులో జయంతి వేడుకలకు వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని ఆటో స్టాండ్ లో ఆటో కార్మికులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు, పర్యాటకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిలమత్తూరు : సత్యసాయిబాబా జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లో ఆవరణంలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి నరసింహరెడ్డి, సుంకుశీవప్ప, మద్దిపి లక్ష్మినారాయణ, వాల్మీకి సోము, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్: సత్యసాయి బాబా జయంతిని గురువారం మండల కేంద్రమైన కొత్తచెరువుతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సత్యసాయి భక్తులు ఘనంగా నిర్వహించారు. సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో గ్రామాల్లో తిరుగుతూ సాయి సంకీర్తనలు ఆలపించారు. కొత్తచెరువులోని నెహ్రూ సర్కిల్లో సాయి భక్తులు అన్నదాన, ప్రసాదాల పంపిణీ చేపట్టారు. సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకొని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

బత్తలపల్లి : సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు ఆమోఘమని పలువురు అన్నారు. సత్యసాయి జయంతిని పురస్కరించుకుని మండలంలోని సత్యసాయి వాటర్ ట్యాంకుల వద్ద బాబా చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండలంలోని 40 గ్రామాలలో సత్యసాయి మంచినీటి కొళాయిల వద్ద మహిళలు పూజలు చేశారు. మాల్యవంతంలోని భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్రాచెరువు సమీపంలోని సత్యసాయి నీటి పంపుల వద్ద కార్మికులు బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండలంలోని సూపర్‌వైజర్ శంకర్, కార్మికులు ఆనంతయ్య, మారుతి, బాషా, సద్గురు కాము, నరసింహులు, చందు, రమాపతి, మురుగేష్‌తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

హిందూపురం : పురపాలక సంఘ వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న శానిటరీ మేస్త్రీలు, సచివాలయ శానిటరీ సేక్రటరీలు పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పారిశుధ్యంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు దోమల నివారణ కోసం అన్ని వార్డుల్లోను ఫాగింగ్ చేపట్టాలన్నారు. నిత్యం వార్డు సెక్రెటరీలు, మేస్త్రీలు వార్డులో అందుబాటులో ఉంటు పారిశుధ్య పనులు పర్వేక్షణ చేయాలన్నారు. దీంతో పాటు యూజర్ చార్జీల వసూళ్లను పెంచాలన్నారు. దీంతో పాటు వారి వార్డు సచివాలయ పరిధిలో అందరితో ట్రేడ్ లైసెన్స్ తప్పని సరిగా వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఇ వెంకటరమణ, ఏఇలు నాగేంద్ర, జనార్ధన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.